
# ఈవారం కథ




ఆ ఊరికి కొత్తగా కచ్చారోడ్డు పడింది. మల్లేశు ఆటోను ఊరు బందుదాకా తెచ్చి ఆపాడు. ఆ ఊరికి ఆటో రావడం వింతే! బిలబిలమంటూ పిల్లలు, పెద్దలు గుమిగూడారు.

“ఎవలు?” అని అడుగుతున్నారు ఒకరు.

అడుగుతున్న ఆమెను గుర్తుపట్టాడు మల్లేశు.

“నేను పెద్దమ్మా.. బాలమల్లేశును. సాయమ్మ చిన్న కొడుకును” అన్నాడు.

“ఓసి నువ్వా కొడుకా! ఎంత పెద్దోనివి అయినవు.. మీ అన్నలు బాగున్నారా? ఆళ్ళు కూడా వొచ్చిండ్లా?”

“రాలే...”

“అవ్వను నూడచ్చినావు బిడ్డా?”

‘ఆ...”

“బొత్తిగ పాణంల బాగులేదు బిడ్డా. మిమ్ముల యాది చెయ్యని దినం లేదు”

వింటూ మల్లేశు ముందుకు సాగి

పోయాడు. వెనక నుంచి మాటలు వినిపిస్తున్నాయి.

"ఇద్దరన్నలు మంచిగ నదువుకు నిరి. నర్కారు నౌకర్లు చేయబట్టిరి. ఇద్దరికీ పెళ్ళిళ్ళు అయ్యే"

"బాలమల్లేశు నదువుకున్నాడు! నదువుకోనని తల్లిని గోనగోన పెట్టి ఇంట్లనుంచి ఎల్లిపాయె"

"పేటల ఆట నదువుతానాడు!"

ఆటోను చూస్తూ మాట్లాడుకుంటున్నారు. పిల్లలు హారన్ వాయించబోతే పెద్దలు వారిస్తున్నారు.

"పెద్దకొడుక్కు పెద్ద నౌకరేగాని, నడిపి కొడుక్కు మామూలు నౌకరట. సిన్న కొడుకు నదువుకోకపాయె. ఆగమైపాయె అనే సాయమ్మరంది"

తనకు చదువంటే ఇష్టం లేకపోయిందా!

నిజం వీళ్ళకేం తెలును! చదువుకునే వీలులేక తన లేతమనను ఎంత క్షోభ వడింది ఎవరికీ తెలియదు.

మల్లేశు మనను గతాన్ని నెమరు వేనుకున్నది.

*** *** *** ***

తనతోటి పిల్లలు బళ్ళో చేరుతున్నారు. తన అన్నలిద్దరు బడికి పోతున్నారు. తనకూ బడికి వెళ్ళాలని ఉంది. చదువు కోవాలని ఉంది. చదువంటే మల్లేశుకు దొరకని జున్నుపాలంత ఇష్టం. దొరికే గడ్డిపూలంత ఇష్టం. కురిసే వానంత ఇష్టం. కాచే వెన్నెలంత ఇష్టం. పారే వాగంత ఇష్టం. ఎగిరే పాలపిట్టంత ఇష్టం. తల్లి ఒడి అంత ఇష్టం.

"అవ్వా... అవ్వా- నే బడికిపోతనే..."

నెమరేసుకుంటూ, నెమరేసుకుంటూ వాకిలిదాకా వచ్చాడు.

చిన్నన్న తల్లితో అంటున్న మాటలు వినిపించాయి- "నువ్వు అన్ననంగతే చూస్తవుగాని నన్ననలు వట్టించుకోవు. అన్న ఫీజు కట్టినవుగానీ నా ఫీజు కట్టినవా? ఇయ్యాల ఫీజు తేకపోతే సార్ బడికి రావద్దన్నడు. గీ చినిగిన బట్టలేసుకొని బడికెట్ల పోను?"

చిన్నన్న ఏడుస్తున్నాడు.

తల్లి బుజ్జగిస్తున్నది.

"బడికిపో బిడ్డా- నేను సారుకు చెప్తతీయి- కాళ్ళ ఏళ్ళ వడ్తా బిడ్డా- నువ్వు బడికి పో- దనరకు ఎట్లనన్న చేసి బట్టలు కుట్టిస్త నాయినా- జెర ఎట్లనన్న నర్దుకో... నీ బాంచెను కొడుకా- ఒక్కదాన్ని ఎంతకని పాకులాడ్తరా. మీ అయ్య దేశాలు వట్టిపాయె... నా గోన ఎవలింటరు బిడ్డా... మన కట్టాలు ఎట్ల బాస్తయి కొడుకా..."

చిన్నన్న మాటలు వినిపించ లేదు.

"సిన్నప్పుడు సిన్న.. పెద్దప్పుడు పెద్ద.. నువ్వు పెద్దోనివి అయితానవు గాదు బిడ్డా- రెక్క లాబడ్తె కార్జం కనవడ్తది. మననేం ఉన్నది కొడుకా- ఉన్న దాంట్ల నర్దుకోవాలె కాదు బాంచెను-" తల్లి ప్రాధేయవడుతున్నది.

ఓహో బడికి పోవాలంటే ఇంత తతంగం ఉందా! ఫీజులు కట్టాలి- మంచి దుస్తులేసుకోవాలి. పుస్తకాలు కొనుక్కోవాలి- తల్లి ఒక్కతి ఎంతకని కష్టవడుతుంది? కూలినాలి చేసి రెక్కలు ముక్కలు చేసుకొని తల్లి ఎంత పాటువడినా కూటికి గడవడమే కష్టంగా ఉంది. ఇక చదువు ఖర్చును ఎలా భరిస్తుంది?

తల్లిని కష్టపెట్టొద్దు అనిపించింది చిన్నారి మల్లేశుకు- అన్నలిద్దరి చదువే దొరోరి దొంగ గొడ్డంత భయంకరంగా తోచింది. చదువనంటె చదవనని మొండికేశాడు మల్లేశు.

తల్లి ఎంత బతిమిలాడినా బామాలినా విన్లేదు. బడికిపోను అన్నాడు. చదువుకోను అన్నాడు.

పైకి మాత్రమే ఆ మాటలు.

బడికి పోవాలని బాలమల్లేశు బాలమనను ఎంతో ఆరాటవడేది. అన్నలకంటే తనే పెద్దవాడైనంత లోతు ఆలోచనలు చేనుకున్నాడు. మొండి నిర్ణయాలు చేనుకున్నాడు.

అన్నల పుస్తకాలు తాకాలని మాత్రం అప్పడప్పుడు మనను పీకేది. కాని. తాకితే అన్నలు కనురుకుంటారు. చిరగకపోయినా పుస్తకాలు చిరిగిపోతాయని కోప్పడతారు. పెన్సిలు ముట్టుకోనివ్వరు. పెన్నును అస్సలు అంటనివ్వరు.

అన్నలిద్దరూ చదువుకుంటూ ఉంటే గోడచాటు నుంచి చూసేవాడు. వాళ్ళు పైకిచదివే అక్షరాలను నెమరు వేనుకునేవాడు.

గొడ్లలో గొడ్డైపోయాడు మల్లేశు. దొరోరి గొడ్లకు నమ్మకమైన కావరిగా పేరు తెచ్చుకున్నాడు. వేన్నీళ్ళకు చన్నీళ్ళు తోడైనట్టు తల్లికి ఆర్థికంగా సాయవడ్తున్నందుకు నంతోషంగా ఉంది మల్లేశుకు.

కూలి ఒకరోజు దొరికి ఒక రోజు దొరకని కరవు రోజులు. కూలి దొరికినా కూలి డబ్బులు అందరి గడ్డు రోజులు!

గింజలు నిండుకున్నాయి.

చుట్టూ ఉన్న ఇళ్ళళ్ళో అప్ప ఇచ్చే వాళ్ళు లేరు. అప్ప ఇవ్వగలిగేవారికి దయలేదు.

కాగుకు గాలితోనే నేస్తం.

కుండలు దులిపితే శారెడు గింజలు దొరికాయి. ఆ శారెడు గింజల్ని విసిరి, ఆ పిండితో మూడు రొట్టెలు చేసింది సాయమ్మ.

నాలుగు ఎండుమిరవ కాయలుంటే గొడ్డుకారం నూరింది.

కొడుకులిద్దర్ని తలా ఒక రొట్టె తిని బడికి పొమ్మని చెప్పింది.

"నద్దిగిన్నెల రొట్టె పెట్టిన- జెర తమ్మునికిచ్చి పోండ్లి కొడుకా" అని కూలికి వెళ్ళిపోయింది సాయమ్మ.

మల్లేశు అప్పటికే వశువులను మందలో కలవడానికి వెళ్ళిపోయాడు.

అడవికిపోయే ముందు నద్దికోనం ఇంటికి వచ్చి చూసిన మల్లేశుకు ఖాళీ గిన్నె కనిపించింది. తల్లి లేదు. అన్నలిద్దరు బడికి వెళ్ళిపోయారు.

గటగట చెంబెడు నీళ్ళు తాగి వశువుల మందలో కలిపిపోయాడు.

*** *** *** ***

మరునాడు రాత్రి సాయమ్మ చిన్న కొడుకు మల్లేశును పొట్టుపొట్టున కొట్టింది.


"అడుక్కొని కూడు తింటూనావురా.. అడుక్కొని తింటూనావు!"

దిబ్బ దిబ్బ వీవు మీద దెబ్బలేసింది.

"ఓవ్వ- నేను అడుక్కోలేదే.. అడుక్కోలేదవ్వా" అని మల్లేశు ఏడుస్తూ చెబుతుంటె విన్లేదు.

"మల్లత్త చూసిందట- పొరగాండ్లు తలో బుక్క ఏసిండ్లట నీకు... అన్నలకు నరిపోంగ నీకు రొట్టెట్ల నరిపోలె... అడుక్కొని తిన మరిగినావు" అని రెక్కలు అలిసేదాకా కొట్టి కొట్టి కొడుకును దగ్గరికి తీసుకొని బోరున ఏడ్చింది సాయమ్మ.

తెల్లవారిన తరువాత లేచి చూస్తే



ఛాతీ

చొక్కా విప్పి ఛాతీ ప్రదర్శించే విషయంలో సల్మాన్ ఖాన్‌కు మరో ఖాన్ పోటీగా తయారవుతున్నాడు. ఈ వేసవి వేడికి తట్టుకోలేక ఎక్కడ బడితే అక్కడ చొక్కా విప్పుకుని కూర్చుటుంటే జనం తట్టుకోలేక పారిపోతున్నారట.

బాలమల్లేశు లేడు!

తనవంతు బుక్క అన్నలకే దక్కని... అన్నల కడుపులన్నా నిండనీ అనుకొని ఇంట్లో నుంచి వెళ్ళిపోయాడు.

చెట్లు, పుట్టలు వెదికి చూసింది తల్లి.

చెరువు... కాలువలు తిరిగి చూసింది. కొడుకు జాడలేదు. గోడు గోడున ఏడ్చింది సాయమ్మ.

కొడుకును కొట్టిన చేతులను గోడుకు చరిచి శావనార్తాలు పెట్టుకున్నది. కొడుకును అన్ని దెబ్బలు కొడితినని గుండెలు బాదుకున్నది. గొంతు పిసుక్కున్నది. జుట్టు పీక్కున్నది.

దొంగ చూపులు చూస్తూ విల్చి న్నారే కానీ కొడుకులిద్దరు మాట్లాడలేదు.

మల్లేశు తల్లికి దూరమై పోయాడు. ఊరికి దూరమై పోయాడు- జ్ఞాపకాల్లో మిగిలిపోయాడు.

సాతాని పావయ్య ఒకరోజు సాయమ్మకు ఎదురుపడి...

"అడుక్కున్నాడనుకొని కొడుకును అంత కొట్టినావు సాయమ్మా! వాని బుక్క వానికి దొరికితే ఎందుకు అడుక్కుంటాడు చెప్పు?" అన్నాడు.

ఆ మాటలు సాయమ్మకు అర్థమైనాయి కానీ అప్పటికే ఆలస్యమైపోయింది.

ముక్కలల్లో కొడుకును చూసుకున్నది. మార్చ్యనిలో కొడుకును చూసుకున్నది. చందమామలో కొడుకు మొహాన్ని చూసుకున్నది. వెన్నెలల్లో కొడుకు నవ్వును చూసుకున్నది. పండుగలనాడు కొడుకు కళ్ళల్లో మెదిలి ఆ తల్లి పాణం తల్లడిల్లేది.

రోజులు గడిచాయి.

నెలలు గడిచాయి.

పదకొండేళ్ళను కాలచక్రం కతినంగా తిప్పేసింది.

*** *** *** ***

గడప ముందు మేనమామ ఎదురైనాడు.

"ఎవలూ?" నొసట చేయి అడ్డు కొని చూశాడు.

మేనమామను పోల్చుకున్నాడు మల్లేశు.

"నేను మావా.. బాలమల్లేశును" అన్నాడు.

"ఏంది!..." తెరిచిన నోరు ఆశ్చర్యంగా అట్లానే ఉండిపోయింది మేనమామకు.

"ఓ అక్కో నీ చిన్నకొడుకు వొచ్చిండే" అని ఇంట్లోకి పరుగెత్తాడు.

అక్క ప్రాణం కాపాడటానికి సంజీవ పర్వతమే నడిచి వచ్చినట్లు చిన్నల్లుని వంక చూశాడు కట్టమల్లు-,

కుక్కి మంచానికి అంటుకపోయిన తల్లి ఆకారాన్ని చూశాడు మల్లేశు.

"అమ్మా" అని గుండెలు మీద పడిపోయాడు.

కొడుకును అమురుకొని చంటి పిల్లవోలె వెక్కివెక్కి ఏడ్చింది సాయమ్మ.

గొంతు పెగుల్తున్నదా.. మాట వస్తున్నదా! చూపులే మాట్లాడ్తున్నాయి. గుండె చప్పుడే మాట్లా

# ఈనాటి లోకం లేటెస్ట్ ఫ్యాషన్‌కి దాసోహం




ఏదైనా ఓ కొత్త వస్తువు మార్కెట్‌లోకి వచ్చిందంటే ఇక ఆ వస్తువు ఫలానా హీరోయిన్ ఉపయోగిస్తున్నదంటే చూస్కోండి జనం పిచ్చిపిచ్చిగా ఆ వస్తువును కొనడానికి ఎగబడుతుంటారు. అయితే ఈ మధ్య బాగా ఆడిన చిత్రం అందులోనూ బాక్స్ ఆఫీసు బద్దలుకొట్టిన హాలీవుడ్ చిత్రం "టైటెనిక్" చిత్రం మాటున కేశాలంకరణకు సంబంధించిన ఓ సరికొత్త ట్రెండ్ రంగప్రవేశం చేసింది. ఆ చిత్రం కలెక్షన్‌తో హోరు సృష్టిస్తుంటే, మరోవైపు ఆ చిత్రం బ్రాండ్‌తో మార్కెట్‌లో రకరకాల వస్తువులు విడుదలౌతున్నాయి. ఈ పరంపరలో ఫ్యాషన్‌కు సంబంధించినవి ముఖ్యంగా సౌందర్య సాధనాలకు చెందినవి విరివిగా వచ్చిపడుతున్నాయి. డ్రెస్‌డన్‌లో హెయిర్‌బ్యూటీకి సంబంధించిన డ్రెస్సర్ మార్కెట్‌లో కనిపిస్తోంది. అక్కడ రాల్ఫ్‌సచ్‌ఓమత్ టైటెనిక్ పేరుతో లేటెస్ట్ హెయిర్‌స్టయిల్స్‌పై ప్రదర్శన ఇచ్చారు. ఇక ఈ లేటెస్ట్ హెయిర్‌స్టయిల్ సంచలనం సృష్టించింది. ఈనాటిలోకం లేటెస్ట్ ఫ్యాషన్‌కు కదా దాసోహం!

పండరినాథ్







ద్దున్నది.

కొడుకును ఇక చూస్తానో లేదో అనుకున్నది. కళ్ళల్లో మెదిలే కొడుకు కళ్ళముందు కనిపించే సరికి సాయమ్మ చూపుల్లో ఎంత వెలుగు! మొహంలో ఎంత కాంతి!!

కొడుకు మొహాన్ని తడిమి చూసింది. భుజాలను తడిమింది. పదేండ్లప్పుడు ఇల్లు విడిచిపోయి.. ఇరవై ఏళ్ళు దాటిన యువకుడై తిరిగి వచ్చాడు కొడుకు.

అంత సంబరాన్ని ఒక్కసారిగా తట్టుకోలేక సాయమ్మ గుండె వణికిపోతున్నది.

తల్లి కోసం మల్లేశు తెచ్చిన బట్టల పాకెట్ విప్పి చూస్తున్నాడు కట్టమల్లు- అతని భార్య వచ్చింది. చిన్నకూతురు వచ్చింది.

"ఎవరో తెల్సా!" అని కట్టమల్లు అంటుండగానే "బాలమల్లేశుట కదా.. బాగున్నవా నాయినా?" అని అత్త, అల్లుణ్ని పలకరించింది.


మరదలు మాత్రం బెదురు బెదురు చూపులు చూసింది.

పాలబుగ్గలు లేకున్నా.. పసిడి ఛాయలు లేకున్నా కాయకష్టం చేసుకునే రైతు బిడ్డలా.. ముద్దమందారంలా కనిపించింది మరదలు!

సాయమ్మ కళ్ళల్లో రెండు రూపాలు కాదు.. రెండు దీపాలు వెలుగుతున్నాయి.

*** *** *** ***

# మండేలా షర్టు 8వేల డాలర్లట బాబోయ్!



ఈనాటి ఫ్యాషన్ యుగంలో గార్మెంట్ ఫ్యాషన్ రంగానికి వున్న విలువ అంతాయింతా కాదు. కళ్ళు మూసి కళ్ళు తెరిచేంతలో ఎన్నో ఫ్యాషనబుల్ అంగవస్త్రాలు మార్కెట్‌లోకి వస్తున్నాయి. ఇప్పటి ఫ్యాషన్‌రంగంలో రెడీమేట్ దుస్తులలో లేటెస్ట్ డిజైన్లను అందించిన పేరు వర్సాచే కు దక్కుతుంది. చనిపోయిన తరువాత కూడా వర్సాచే పేరు గార్మెంట్ రంగంలో మార్మోగి పోతోంది. ఆమధ్య దక్షిణాఫ్రికాలో వర్సాచే రెండు డిజైన్లతో రెండు రకాల షర్టులను రూపొందించాడు.ఓ షర్టును రాష్ట్రపతి మండేలాకు వర్సాచే బహూకరించాడు. ఇక మిగిలినది కేప్‌టౌన్‌లో వేలం వేయగా అద్భుతాన్ని సృష్టించింది. కేప్‌టౌన్‌లో వేలంలో మండేలా షర్ట్ 30వేల రేండ్స్‌కు అమ్ముడుపోయింది. అంటే 8వేల అమెరికన్ డాలర్లన్నమాట. ఇక వర్సాచే లాంటి డిజైనర్ రూపొందించినందుకు ఈ షర్టుకు ఇంత విలువ నిచ్చినా రాష్ట్రపతి మండేలా పేరుతో రూపొందించినందువల్లనే ఈ షర్టుకు ఇంత విలువ వచ్చిందన్న విషయం మరువకూడదు.

పండరినాథ్

అల్లుడు తిరుగు ప్రయాణం అవుతున్నప్పుడు అన్నాడు కట్టమల్లు-

"గరీబోల్లం... మాతోని మీ పెద్దన్న మాట్లాడ్డడా! తీరిక లేని పనులు- తల్లి బాగలేదని చెపిన ఏద్దామని పోతె మీటింగులట- కల్వలే- కాసా కరికి చెప్రాసికి చెప్పి వొచ్చిన- మీ అన్న రాలేదు. ఉత్తరం రాసిండు" అని చెప్పాడు కట్టమల్లు.

"నెలకు" రొండొందలు పంపిస్తా అని రాసిండు. మీ నడిపి అన్నకు లీబు దొర్కలేదట. నెలకు నూరు పంపిస్త అని రాశిండు. మరి నువ్వేం పంపుతవు?" అని అల్లుని వంక చూశాడు.

"అమ్మను నాతో తీసుకపోతా" అన్నాడు మల్లేశు.

"మందులిప్పిస్తా" అన్నాడు. "బాగైన తరువాత తీసుకొస్తా" అన్నాడు.

అనడమే కాదు.

ఆటోను ఇంటిదాపు దాకా తీసుకవచ్చాడు.

తల్లిని రెండు చేతుల్లో ఎత్తుకొని ఆటోలో కూర్చోబెట్టుకున్నాడు.

మల్లేశు మరదలుకు అత్తమీదనే జాలి కలిగిందో- బావ మీదనే మనసయిందో, ఆటో మీదనే మోజయిందో...

"అత్త ఒక్కతి ఎట్లా పోతది.. వెంటపోనా?" అని తండ్రిని అడిగింది.

తండ్రి సరే అనగానే ఒక్క అంగలో ఆటోలో ఎక్కి కూర్చున్నది. తల్లి బట్టలు సర్ది తెచ్చింది.

"ఇక పోదామా అమ్మా" అని అడిగాడు మల్లేశు. దస్తీతో తల్లి మొహం తుడిచాడు. చెవులకు చలి తగలకుండా తువ్వాలు చుట్టాడు.

"పద బిడ్డా..." అన్నది సాయమ్మ.

ఆటో ముందుకు సాగిపోయింది...!!

